క్లుప్తంగా

రాష్ట్ర మహాసభలను సక్సెస్ చేయాలి



డిచ్‌పల్లి : ఈనెల 13, 14వ తేదీల్లో జిల్లాకేంద్రంలోని జరిగే ఐఎఫ్‌టీయూ 9వ రాష్ట్ర మహాసభలను సక్సెస్ చేయాలని జిల్లా కార్యదర్శి జేపీ గంగాధర్ కోరారు. శనివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని బీడీ కంపెనీ కార్మికులతో కలిసి రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేపీ గంగాధర్ మాట్లాడుతూ 13న నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియం నుంచి కోటగల్లీ భగత్‌సింగ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం అక్కడే భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. జిల్లాలోని బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అలాగే 14 న గాయత్రినగర్ వెంకటేశ్వర కల్యాణమండపంలో ప్రతినిధుల సభ నిర్వహిస్తారని తెలిపారు. పోస్టర్ల ఆవిష్కరణలో భారతి, దాసు, రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



డిచ్‌పల్లి : పేదలు, నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఒక వరమని ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ అన్నారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్ (డి) గ్రామానికి చెందిన నలుగురు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ లక్షల ఖర్చుతో ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న వారికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ రమేష్, ప్రమోద్, గంగాధర్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌కు నివాళి



ఖలీల్‌వాడి : నిజామాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి భౌతికకాయానికి నగరంలోని సరస్వతినగర్‌లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ శనివారం నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రామకృష్ణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, యాక్టివ్ పాలిటిక్స్‌లో ఉన్నప్పుడు నిజామాబాద్ రూరల్,డిచ్‌పల్లి,ధర్పల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్‌గౌడ్, జిల్లా మైనార్టీ నేత సయ్యద్‌ఖైసర్ తదితరులు ఉన్నారు.

మహిళలు తమ పిల్లలకు విలువలు నేర్పించాలి

నిజామాబాద్ అర్బన్ : మహిళలు తమ పిల్లలకు విలువలను నేర్పించాలని సరస్వతీ విద్యాపీఠం నిర్వాహకుడు హరిస్మరణ్ రెడ్డి అన్నారు. శనివారం న్యూ అంబేడ్కర్ భవన్లో ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి బద్రీనాథ్, రామకృష్ణారెడ్డి, కీర్తి సుదర్శన్, నీలవేణి రాజేశ్, మనోరమ ఆస్పత్రి వైద్యురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



జక్రాన్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణ్‌పల్లిలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ కుంచాల విమల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదరి లత దేవరాజ్, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పోతే రాజు, ఉపసర్పంచ్ సుప్రియ నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నిట్ శేఖర్, మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్ , నాయకులు కుంచాల రాజు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో కానరాని అభివృద్ధి

- నగరంలోని రాయల్ పార్క్, నిజాం కాలనీలో స్థానికుల అవస్థలు
- ప్రమాదకరంగా మట్టి రోడ్లు, మురికి కాల్వలు



కాలనీలో అధ్వానంగా మారిన డ్రైయినేజీ



ప్రమాదకరంగా మారిన కాలనీకి వెళ్లే రోడ్డు మార్గం

ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : నగరంలోని అర్సపల్లి ప్రాంతంలో ఉన్న రాయల్ పార్క్, నిజాం కాలనీలో సమస్యలు తిష్టవేశాయి. ఏళ్లు గడుస్తున్నా ఇక్కడ మచ్చుకైనా అభివృద్ధి జరిగినట్లు కనిపించడం లేదు. పేద ప్రజలకు కనీస సౌకర్యాలు, వసతులు కరువయ్యాయి. సమస్యల నడుమ దుర్భర జీవనం సాగిస్తున్నారు. స్థానిక కార్పొరేటర్, నగర మున్సిపాలిటీ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 15వ డివిజన్ పరిధిలో ఉన్న రాయల్ పార్క్, నిజాం కాలనీ ప్రాంతాలు ఏర్పడి దాదాపు పదిహేనేళ్లకు పైగానే అవుతోంది. ప్రస్తుతం ఇక్కడ 150కి పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కొత్తలో వేసిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ కూడుకుపోవడంతో వినియోగంలో లేకుండా పోయింది. రోడ్ల మధ్యలో మ్యాన్‌హోల్స్ ఎత్తుగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రెయినేజీ కాలువలు లేకపోవడంతో మురికి కాలవలు అధ్వాన్నంగా మారాయి. మురికి నీరు ఖాళీ స్థలాలు, ఇళ్ల మధ్యలోకి చేరి చెరువు కుంటలను తలపిస్తున్నాయి. దోమలు, పందుల బెడద పెరిగి రోగాల బారిన పడుతున్నామని, మున్సిపల్ అధికారులు ఇంతవరకు నివారణ చర్యలు చేపట్టలేదని కాలనీ ప్రజలు పేర్కొంటున్నారు.

కోతకు గురైన రోడ్లు..

రాయల్ పార్క్, నిజాం కాలనీలకు వెళ్లడానికి ఉన్న రోడ్డు మార్గం ప్రమాదకరంగా మారింది. పెద్ద మురికి కాలువ పక్కనే ఉండడంతో రోడ్డు కోతకు గురైంది. ప్రతీ వర్షాకాల సీజన్‌లో సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. కూలుతున్న రోడ్డు గుండా ద్విచక్ర వాహనం మాత్రమే వెళ్లేందుకు అవకాశం ఉంది. ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్న వాహనం అదుపుతప్పి డ్రెయినేజీ కాలువలో పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. దీనిని బాగు చేయించి సీసీ రోడ్డు వేయించాలని కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్‌ను, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

పట్టించుకునేవారే లేరు



కాలనీలో ఎక్కడ కూడా అభివృద్ధి పనులు జరగలేదు. రోడ్లు సక్రమంగా లేవు. డ్రెయినేజీ కాలువలు లేకపోవడంతో మురికి నీరు ఇళ్ల చుట్టూ చేరుతోంది. మెయిన్ రోడ్డు నుంచి కాలనీలోకి వచ్చే రోడ్డుమార్గం ప్రమాదకరంగా మారింది. దానిని సరి చేసి సీసీ రోడ్డు వేయాలని ఎన్నిసార్లు కోరినా ఎవరు పట్టించుకోవడం లేదు.

– షేక్ కలీం, స్థానికుడు

అటెన్షన్ ప్లీజ్..

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామ శివారులో పొలాల్లో విద్యుత్ స్తంభం ఒక పక్కకు బాగా వంగిపోయి ప్రమాదకరంగా ఉంది. విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

– సిరికొండ

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: **శివకుమార్, ట్రాన్స్‌కో ఏఈ**

ఫోన్ నంబర్ : **8331017725**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం : లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని సందీప్ గార్డెన్స్‌లో శుక్రవారం రాత్రి జరిగిన క్లబ్ కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి పి.లక్ష్మీనారాయణ తెలిపారు. క్లబ్ అధ్యక్షుడిగా జిల్కర విజయానంద్, కార్యదర్శిగా చింతల గంగాదాస్, కోశాధికారిగా మచ్చ రవీందర్, ఉపాధ్యక్షులుగా చెన్న రవీంద్రనాథ్ గుప్త, అబ్బాయి లింబాద్రి, సంయుక్త కార్యదర్శిగా ఇరుమల శివలింగం ఎన్నికయ్యారు. మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్‌గా లక్ష్మీనారాయణ, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్‌గా కరిపె రవీందర్, జీఎల్‌టీ కోఆర్డినేటర్ గా పుల్లం హన్మాండ్లు, పీఆర్వోగా రవీందర్ ఎన్నికైనట్లు తెలిపారు.

ఆధ్యాత్మికం

కమనీయం లక్ష్మీ నృసింహాస్వామి కల్యాణం



డిచ్‌పల్లి : మండలంలో ప్రసిద్ధి పొందిన నర్సింగాపూర్ (కొత్తపేట్) గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయ బ్రహోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మణికాంత్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు చౌట్‌పల్లి గంగాప్రసాద్ దీక్షితులు స్వామి వారి కల్యాణవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్ స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



డిచ్‌పల్లి : మండలంలోని మిట్టాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణమందిరంలో శనివారం నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. యజ్ఞాచార్యులు మగ్రిపల్లి శ్రీధరాచార్యుల పర్యవేక్షణలో శనివారం ఉదయం గ్రామంలో విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఊరేగించారు. భక్తులు భజన పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం విగ్రహాలకు జలాధివాసం, క్షీరాధివాసం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేలు గణేశ్, ఉప సర్పంచ్ తంగెళ్ల సరస్వతి కిషన్, ఎంపీటీసీ బాల గంగాధర్, ఆలయ కమిటీ చైర్మన్ గోపు వెంకన్న, రవి, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, ఒడ్డం నర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామ గల్ఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బండిపై చర్యలు తీసుకోవాల్సిందే..

- నియోజకవర్గాల్లో నిరసనలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అరెస్ట్ చేయాలని పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు



1వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎంపీ బండి సంజయ్‌పై ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ మహిళా నాయకులు

ఖలీల్‌వాడి : ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నగరంలోని మూడవ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, నూడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షులు సిర్ప రాజు ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్‌కుమార్ కు ఫిర్యాదు చేశారు. 1వ టౌన్ పోలీస్‌స్టేషన్ బీఆర్‌ఎస్ నేతలు ఎస్సై ఉదయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఇందులో మగ్గరి హన్మండ్లు, సిరాజ్, అజీమ్, ఇమ్రాన్ ఉన్నారు. నగరంలోని ఆరోటౌన్‌లో బీఆర్‌ఎస్ నేతలు ఎంఎ ఆలీం, అక్తర్ హైమద్, అబ్దుల్ ఖుర్షీద్‌లు ఎస్సై సాయికుమార్‌గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. నాలుగువ, రెండవ పోలీస్‌స్టేషన్ పరిధిలో బీఆర్‌ఎస్ నేతలు ఎస్సైలు సందీప్, పూర్ణేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు.

నిజామాబాద్ సిటీ : ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం నిజామాబాద్ రూరల్ మండలం బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మీసాల మధుకర్ రావు, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై లింబాద్రి పేర్కొన్నారు.

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డిచ్‌పల్లి సీఐ డి.మోహన్‌ను కలిసి బండి సంజయ్‌పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అంతిరెడ్డి మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు నారాయణరెడ్డి తదితరులున్నారు.

ధర్పల్లి (ఇందల్వాయి): ఇందల్వాయి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చెలివేరిదాసు, నాయకులు చింతల దాసు ,క్రాంతి, రఘు, కుమార్ తదితరులు న్నారు.

జక్రాన్‌పల్లి : మండల పోలీస్‌స్టేషన్‌లో మండల బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బండి సంజయ్‌ను అరెస్ట్ చేయాలని ఎస్సై శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, ఎంపీటీసీ సభ్యులు గడ్డం గంగారెడ్డి, తలారి మరియా సతీష్, ముస్నూరు గంగాధర్, ఉపసర్పంచ్ జక్కం బాల్‌కిషన్ తదితరులున్నారు.

మోపాల్ : బీజేపీ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వాఖ్యల పైన మోపాల్ మండల బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం మోపాల్ పోలీస్ లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మొచ్చ శ్రీను, మండల నాయకులు పాల్గొన్నారు.

సిరికొండ : మండల కేంద్రంలో గల తెలంగాణ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు శనివారం దహనం చేశారు. పోలీస్ స్టేషన్‌లో సంజయ్‌పై ఎస్సైకి ఫిర్యాదు చేశారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు రాజారెడ్డి, రమేష్, గంగాదాసు, ఎంపీటీసీలు సతీష్, గోవర్ధన్, నాయకులు అన్సర్, సాయిచరణ్, సంతోష్‌రెడ్డి, గౌస్, కిషన్‌రెడ్డి, గంగారెడ్డి, రంజిత్, ఆదిత్య, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రూరల్ ఎస్సైకి ఫిర్యాదు అందజేస్తున్న నాయకులు



డిచ్‌పల్లి సీఐ మోహన్‌కి ఫిర్యాదు..



మోపాల్ మండలంలో..



జక్రాన్‌పల్లిలో ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు





ఇందల్వాయిలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, సిరికొండలో..

పరిశుభ్రతపై అవగాహన

పెర్కిట్(ఆర్మూర్) : ఆర్మూర్ మండలం అమ్దాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు శనివారం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పిప్రి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకటరమణ చిన్నారులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గంగామణి, తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	57,550	వెండి (కిలో)	68,000
22 క్యారెట్స్	53,414	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	12	25
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
జిర్నిసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	50	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	50	70
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1- బలగం- 1.40, 7.30
ఆర్.ఆర్.ఆర్. (తెలుగు)-10.10 సార్- 4.30,10.20
స్క్రీన్-2- తు జూఠి మై మక్కార్(హిందీ)10.25
65-ఇంగ్లీష్-2డీ-1.45 4.40,10.40
ఆర్ఆర్ఆర్-(తెలుగు)- 7.00
స్క్రీన్-3- తు జూఠి మై మక్కార్(హిందీ)
1.30, 4.35, 7.40, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- తు జూఠి మై మక్కార్(హిందీ)
11.40,3.10 ,6.40,10.10
స్క్రీన్-2 - తు జూఠి మై మక్కార్(హిందీ)
9.50,1.20,10.40
బలగం-4.50 సార్ -1.50, 7.40
స్క్రీన్-3- 65 (తెలుగు) - 11.15
దోచేవారెవరు రా -1.30 టాక్సీ-4.05
ఆర్ఆర్ఆర్ (తెలుగు) - 6.50
స్క్రీన్-4- సీఎస్ఐ సమతా-(తె),1.50
స్క్రీమ్-6(ఇంగ్లీష్) - 4.40, 9.40
65(ఇంగ్లీష్)-7.25

దేవి – సార్
నటరాజ్ – 65
లలితామహల్ – ఆర్.ఆర్.ఆర్
విజయ్ – బలగం

క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నతమైంది



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్



నృత్యం చేస్తున్న విద్యార్థులు

మాక్లూర్ : పాఠశాల ఏదైనా క్రమశిక్షణతో కూడిన విద్య అందించినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎంపీపీ ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని గుత్ప సీపీఆర్ఎం పాఠశాల హెచ్ఎం నిత్యానందం ఆధ్వర్యంలో జరిగిన సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచే విద్యాబోధన పటిష్టంగా ఉండాలన్నారు. తరగతిలో ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆలరించాయి. ఈ కార్యక్రమంలో జయసింహాగౌడ్, జనార్ధన్, మల్లారెడ్డి, రవికుమార్, రంజిత్, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు ఐఎఫ్‌టీయూ జిల్లా మహాసభలు

ఖలీల్‌వాడి : నేడు నగరంలోని రైల్వేకమాన్ పాత అంబేడ్కర్ భవన్‌లో 2వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి పుట్ట వరదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథులుగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సుభద్ర, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గడ్డం గంగులు, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు గంగారెడ్డి , ప్రధాన కార్యదర్శి గంగాధర్ పాల్గొంటారని తెలిపారు.

రేపు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

రుద్రూర్: చందూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో సోమవారం విద్యుత్ వినియోగదారు ల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రవికుమార్ తెలిపారు. రుద్రూర్ మండల కేంద్రంలోని ఏ డీఈ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. వేదికలో కోటగిరి, రుద్రూర్, వర్ని, చందూర్, మోస్రా మండలాలకు సంబంధించి విద్యుత్ సమ స్యలు ఉన్న వినియోగదారులు రావాలన్నారు.